మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 29 జనవరి 2025 పేజీలు 8

## మన్యంకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి

# బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** వచ్చే నెల ఫిబ్రవరి 7 నుండి మార్చి 16 వరకు నిర్వహించనున్న మన్యం కొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను (జాతర) అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన ఎస్.పి.డి జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లతో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని,గత సంవత్సరం జరిగిన లోటుపాట్లు జరగకుండా ఈ సంవత్సరం భక్తులు అసౌర్యానికి గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన తాగునీరు, శానిటేషన్, టాయిలెట్లు ,బందోబస్తు రద్దీ నియంత్రణ,పార్కింగ్ వంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా చూడాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు మానిటరింగ్ కమిటీ,వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ,ఫుడ్ కమిటీ,ఫైనాన్స్ కమిటీ,ఫెస్టివల్ కమిటీ,లా అండ్ ఆర్డర్ అర్ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. జాతరకు ముఖ్యమంత్రి,వి. ఐ.పి.లు వచ్చే అవకాశం ఉంటుందని,అందుకు కనుగుణంగా అధికారులు శ్రద్ధగా ఏర్పాట్లు చేయాలని సూచించారు అలాగే వివిధ శాఖల అధికారులకు అప్పగించిన విధులను సక్రమంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని అన్నారు. కొండ మీదకు మినీ అర్.టి.సి.బస్సులు ఏర్పాటు చేయాలని,ఫిట్నెస్ ను రవాణా శాఖ అధికారులతో తనిఖీ చేయించి ఫిట్నెస్ సరిగా ఉన్న బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారుకొండ మీదికి భక్తులు చేరుకునేలా దొడ్డు మధ్య లో దుకాణాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .అర్%ఽ%బి శాఖ బారికే డింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు క్షేత్ర స్థాయి పర్యటన చేసి ఏర్పాట్లు పరిశీలించాలని కోరారు.రాబోయే 3,4 సంవత్సరం లలో మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి యోచన మేరకు ప్రత్యేకంగా అధికారులు దేవాలయం ను సందర్శించి తీసుకుని పూర్తి వివరాలతో ప్రణాళిక రూపొందించారని తెలిపారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరఫున ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యూ లైన్ నిర్వహణ,షీ టీమ్ లు,మఫ్టీ టీమ్ లు,ప్రత్యేక పోలీస్ టీమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. %బా%స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు భాగంగా ముఖ్యమైన రోజులైన ఫిబ్రవరి 12 న స్వామి వారి గరుడ వాహన సేవ, రథోత్సవం,ఫిబ్రవరి 26 న మహా శివ రాత్రి, అలాగే మార్చి 14న శ్రీ అమ్మవారి తిరకల్యాణోత్సవం, రాత్రి గరుడ వాహన సేవ,విమాన రథోత్సవం ఉంటాయని ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అలాగే ఇతర రద్దీ రోజులలో సైతం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలని, ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే ఎక్కువ బస్సులు నడపాలని, వైద్య ఆరోగ్యశాఖ తరఫున కొండపైన, కొండ దిగువన అలివేలు మంగతాయారు దేవాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు, డాక్టర్లు, మందులు ఏర్పాటు చేయాలని, ట్రాన్స్కో ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, జనరేటర్ ఏర్పాటు చేయాలని, అగ్నిమాపకశాఖ ద్వారా కొండపైన,దిగువన అవసరమైన అగ్నిమాపక సాధనాలతో సిద్ధంగా ఉండాలని, 5 కిలోమీటర్ల పరిధిలో మద్యపానాన్ని నిషేధించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

# వేగంగా భూసేకరణ చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్** భూసేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికా రులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనుల ను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్‌హల్‌లో భీమా ప్రాజెక్టు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు, నారాయణపేట కొడంగల్ ఎత్తి పోతల పథకాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. భీమా ప్రాజెక్టుకు సంబంధించి జిల్లాలోని మక్తల్, మాగనూర్, కృష్ణా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న 45.34 ఎకరాలకు అవార్డు పాస్ అయినందున వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆయామండలాల తహసిల్దార్ లను ఆదేశించారు. అలాగే 28.56 ఎకరాలకు నష్టపరిహారం డబ్బు ఎస్.డీ.సీ ఖాతాలో జమ అయిందని, దీనిపై కేసు కూడా నడుస్తోందని ఎస్‌డిడి జిల్లా కలెక్టర్‌కి తెలిపారు. ఇక 74.61 ఎకరాలకు సంబంధించిన నష్టపరిహారం డబ్బు కోర్టులో డిపాజిట్ చేసినట్లు ఎస్.డీ.సీ ( ఆర్డీవో) తెలిపారు. జిల్లా జడ్జిని సంప్రదించి వివరాలు తీసుకుంటామని ఆర్డీవో రామచందర్, నీటి పారుదల శాఖ ఎస్.ఈ.శ్రీధర్ కలెక్టర్ కు తెలిపారు. ఇదే కాకుండా భీమా ప్రాజెక్టు కింద ఇంకా 16.16 ఎకరాల భూసేకరణ వివిధ దశలలో పెండింగ్ లో ఉందని, అవార్డు పాస్ కాలేదని వారు తెలిపారు. నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద మక్తల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలలో

మిగతా 2లో

## రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి

# నివారణా చర్యలు చేపట్టాలి

### - కేసుల ఛేదనకు అన్ని కోణాలలో అన్వేషించాలి
### - సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరీధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రతీ గ్రామాన్ని పోలీస్ అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తిస్థాయిలో నిఘాఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులను ఆదేశించారు.వనపర్తి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ %ఖీూ% రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు అవకాశం ఉన్నందున ప్రతి గ్రామాన్ని పోలీస్ అధికారులు వారానికి ఒకసారి సందర్శించి పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలని, గ్రామాలలో సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి తగుచర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కవ మంది పబ్లిక్‌తో పోలీస్ అధికారులు కాంటాక్ట్

మిగతా 2లో

# అర్హులైన రైతులకు రైతు భరోసా

### - సంక్షేమ పథకాల అమలులో అధికారులే కీలకం
### - ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించడం అత్యంత ముఖ్యం
### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అర్హులైన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకం చేరాలని రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు., అర్హులైన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే రైతు భరోసా పథక లబ్ధిని చేరవేయడం ప్రధాన లక్ష్యమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో కలిసి సంక్షేమ పథకాల అమలు తీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో చర్చించారు. వ్యవసాయానికి అనుకూలమైన భూములను మాత్రమే గుర్తించి, అర్హత గల రైతులకు పథకాలు అందేలా నిర్ధారించడంలో అధికారుల బృందాలు సమన్వయం చేసి పనిచేయాలి అని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యం లేని భూములను తహసిల్దార్‌లు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో గుర్తించాలి అని స్పష్టం చేశారు. లే అవుట్లు, ఇళ్ల నిర్మాణాలకు ఉపయోగించిన భూములు, భూసేకరణకు వెళ్లిన భూములు వంటి వ్యవసాయానికి అనువుకాని భూభాగాలను 100% ఖచ్చితత్వంతో గుర్తించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియతో రైతుల సంక్షేమం సాధించడమే కాకుండా, పథకాలలో పారదర్శకతను మరియు న్యాయసమ్మతతను కాపాడటం కూడా ప్రభుత్వ ధ్యేయమని, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి గ్రామంలో సర్వేలు చేపట్టాలని, అలాగే ప్రజా పాలనలో అందిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. , ప్రతి గ్రామంలో హౌస్‌హోల్డ్ డేటాను ఖచ్చితంగా సేకరించడం ద్వారా అర్హులైన కుటుంబాలను గుర్తించాలి అని సూచించారు. ప్రజా పాలనలో అందిన అన్ని దరఖాస్తులను సమీక్షించి, నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులను మంజూరు చేయడం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆధార్, కుటుంబ సమాచారం, ఆదాయ వివరాల వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లను సరిచూడడం ద్వారా

మిగతా 2లో

## బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్అండ్‌బి ద్వారా అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామీణ నీటి సరఫరా శాఖ భక్తులకు అవసరమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన విస్తృత ప్రచారం నిర్వహించాలని డిపిఆర్ ఓ ను ఆదేశించారు .శానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్య తలచకుండా చూడాలని డిపిఓ ను ఆదేశించగా, ఉద్యాన శాఖ ద్వారా బ్రహ్మోత్సవాల సమయంలో దేవాలయం చుట్టుపక్కల పూల అలంకరణతో పాటు ,మొక్కల ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు పోస్టర్ ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,దేవాలయం చైర్మన్,పాలక వర్గ సభ్యులు ఆవిష్కరించారు సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, మన్నెంకొండ దేవస్థానం చైర్మన్ అలహరి మధుసూదన్, డి.ఆర్.ఓ.కె.వి.వి రవి కుమార్ వివిధ శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వేగంగా భూసేకరణ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

550 ఎకరాల భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇక ఆర్ అండ్ ఆర్ కు సంబంధించి జూరాల పరిధిలో ముంపు ప్రభావిత అనుగొండ, అంకెన్‌పల్లి, దాదన్‌పల్లి, అలాగే సంగం బండ జలాశయం పరిధి లో ముంపు ప్రభావిత ఉజ్జల్లి, గార్లపల్లి, సంగం బండ గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వీటితో పాటు భూత్పూర్, నేరేడు గాం ముంపు ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికీ ప్రభుత్వ%శీ% ప్రత్యేక చొరవ తీసుకోనుందని కలెక్టర్ తెలిపారు. అయితే సమావేశ ప్రారంభంలో ఎస్.డీ.సీ అధికారులు భూసేకరణకి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను తనకు ఇవ్వక పోవడంపై, సమావేశంలో ఫైల్స్ ఏమీ లేవని అధికారులు జవాబు ఇవ్వడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి భూ సేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు భూ సేకరణకు సంబంధించిన సమగ్ర వివరాలు, పూర్తిస్థాయి ఫైల్స్ తో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏమీ లేకుండా, వివరాలు ఇవ్వకుండా సమావేశానికి ఎందుకు వస్తారని నిలదీశారు. మరోసారి ఇది పునరావృతం కాకుండా ముందస్తుగా సమగ్ర వివరాలు, జాబితాలతో సమావేశానికి రావాలని సూచించారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీవో రామచందర్ నాయక్, మక్తల్ సర్కిల్ ఎస్.ఈ. శ్రీధర్, మహబూబ్ నగర్ సర్కిల్ ఎస్.ఈ. చక్రధరం, పిఆర్ఈఈ హీర్యా నాయక్, ఎన్‌డిసి కార్యాలయ అధికారులు, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## నివారణా చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

కావడం ముందస్తు సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఇసుక, పీ.డి.ఎస్ రైస్ అక్రమ రవాణా, పేకాట జరగకుండా పకడ్బందీగా నిఘా ఉంచి పట్టుకొని కేసులు నమోదు చెయ్యాలని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు. అధికారులకు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లకు కొత్తగా వచ్చిన సిబ్బందికి ప్రజలతో ఎలా మాట్లాడాలో, ఎప్పుడైనా సమస్యలు తలెత్తినపుడు ప్రజలతో ఎలా వ్యవహరించాలో తెలుసుకునేలా వారికి స్వేచ్ఛను కల్పించాలని, తరచు గ్రామాలను సందర్శించేలా చేసి విధులపట్ల అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు, సైబర్ క్రైం డీఎస్పీ, రత్నం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాల్ రెడ్డి, వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాలలో జాబ్ మేళా

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ వారి సహకారంతో డాక్టర్ బి.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల (ఎ) జడ్చర్ల లో తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్, ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను జనవరి 31 శుక్రవారం రోజు 11 గంటలకు కళాశాలలోని సెమినార్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుకన్య తెలిపారు. ఫాక్స్కాన్ కంపెనీలో 500 ఉద్యోగాల కొరకు నిర్వహించే ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. 10వ తరగతి కనీస విద్యార్హత కలిగివుండి, 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి ఆసక్తి గల అభ్యర్థులు 10వ తరగతి సర్టిఫికెట్, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, రెండు సెట్స్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు తీసుకుని రావాలని సూచించారు.

## పశు వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జెడి అధికారి. మధుసూదన్ గౌడ్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని మంగళవారం నాడు పశు వైద్యశాల హాస్పిటల్ ను. జిల్లా జెడి పశు వైద్య అధికారి. మధుసూదన్ గౌడ్.హాస్పిటల్ ను పరిశీలించి ఆకస్మికంగా రికార్డులను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మందుల కొరత కూడా ఉన్న వెంటనే మాకు సమాచారం అందించాలని ఎవరికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని డాక్టర్కు వైద్యాధికారులకు తెలియజేశారు ఈ. కార్యక్రమంలో పశు వైద్య అధికారి.డాక్టర్ ప్రవీణ్. కుమార్. సిబ్బందులు .శ్రీనిధి రఘు.అల్ల.తరుణం. తదితరులు.పాల్గొన్నారు..

## జిల్లాలో చేపట్టిన ఉపాధి హామీ పనులను మార్చిలోగా పూర్తి చేయాలి - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ లక్ష్యాలపై ఎంపీఓలు, ఏపీఓలతో డి ఆర్ డి ఓ ఉమాదేవితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీలకు సమయానుసారంగా పేమెంట్లు పూర్తి చేయడమే కాకుండా, వారితో నిర్దేశించిన పనులను కూడా సక్రమంగా చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ వారానికి ఆ వారం 100% పేమెంట్లు పూర్తయ్యేలా ఏపీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ పనులు అంతరాయం లేకుండా పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని ఆదేశించారు. నర్సరీలకు కూడా పేమెంట్స్ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా మంజూరు అయినా 317 మరుగుదొడ్లు పూర్తి చేయాలీ %ద% సామూహిక మరుగుదొడ్లు కూడా మార్చి లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

## వేరుశనగ గరిష్ట ధర 6434

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం వేరుశనగ గరిష్ట ధర 6434, మోడల్ ధర 5610, కనిష్ట ధర 5000 వేల ధర పలికింది. 333 మంది రైతులు 3735 క్వింటాల వేరుశనగను మార్కెట్ యార్డ్ కు తేవడం జరిగింది. మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో రైతులకు వసతులు కల్పించారు.

## ఎంపీడీవోను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**నర్వ మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు కనబరిచిన అధికారులకు పురస్కారాలు అందించడంలో భాగంగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నర్వ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించినందుకుగాను ఎంపీడీవో టి శ్రీనివాస్ సేవలను గుర్తించి నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న నేపథ్యంలో మంగళవారం నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీనాయకులు ఎంపీడీవో టి శ్రీనివాస్ ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన అధికారి అని, భవిష్యత్ లో మరిన్ని అవార్డులు ఆయనను వరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకుడు దండు అయ్యప్ప, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎం లక్ష్మణ్, డాక్టర్ శంకర్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, అయ్యన్న, దాసరి గోపి, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ డైరెక్టర్ ఎ. స్వప్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ మరియు నారాయణపేట జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని వినియోగించుకోవలేనని, ధరఖాస్తు చివరి ఫిబ్రవరి 9 వరకు ఆన్లైన్ www.tgbcstudycircle.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క కుటుంబ వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1,50,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2,00,000 లోపు ఉండాలి. అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు ఇంటర్మీడియట్ %ద% డిగ్రీ పరీక్షలో వచ్చినమార్కుల ఆధారంగా ఉంటుంది.అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14 వరకు నిర్వహిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు 75% తరగతులకు హాజరు అయిన వారికీ నెలకు రూ. 1500 స్టైఫండ్ ఫండ్ కింద ఇవ్వబడునని తెలిపారు.ఇంతకుముందు బి.సి.స్టడీ సర్కిల్ లో కోచింగ్ తీసుకున్నవారు అనర్హులు. మరిన్ని వివరములకు బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్, మెట్టుగడ్డ, గవర్నమెంట్ బి.ఎడ్. కళాశాల ప్రాంగణం నందు ఆఫీసు వేళలలో సంప్రదించవచ్చని తెలిపారు.

## వికలాంగ ఉద్యోగ సంఘం కాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా డిఫరెంట్లీ ఏ బుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 కాలెండర్‌ను నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల ఆవిష్క రించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షు లు శ్రీ కమ్లు నాయక్, జిల్లా గౌరవ అధ్య క్షులు శ్రీ లక్ష్మణ్ శ్రావణ్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ ఫజుల్ రహమాన్ ,కోశాధికారి సాయప్ప జిల్లా జాయింట్ సెక్రెటరీ బాల కృష్ణ జిల్లా మహిళా సెక్రెటరీ నరసమ్మ పాల్గొన్నారు

## అర్హులైన రైతులకు రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పారదర్శకతను నిర్ధారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియలో గ్రామస్థాయి సర్వేలు ప్రజల నమ్మకాన్ని పొందడంలో మరియు పథకాలకు అర్హులైన వారికి లబ్ది పొందేలా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించడం అత్యంత ముఖ్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన నిజమైన లబ్దిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇల్లు అనర్హులకు చేరకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా అధికారులపైనే ఉంటుందని జిల్లా కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సమస్యలతో పాటు ధరణి పెండింగ్ సమస్యలను ఆర్డీవోలు తాహసిల్దార్లు తమ పరిధిలో ఉన్న అన్ని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని, అనర్హులకు ఎవరికైనా సంక్షేమ పథకాల అందితే సంబంధిత అధికారులను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అమరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, అచ్చంపేట, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, ఆర్డీవోలు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతను పురస్కరించుకుని ముద్రించిన గోడపత్రికలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరికీ ముఖ్యమైనదని ఈ ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రత గురించి అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం.అని జిల్లా కలెక్టర్ తెలిపినారు . ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా, విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు .రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతాచర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, రోడ్డు సేఫ్టీ అధ్యక్షుడు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత భర్త మల్లేష్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న మాదిగ ఐక్యవేదిక నాయకులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో సోమవారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ పై మాదిగ ఐక్యవేదిక నేతలు దాడిని తీవ్రంగా ఖండించారు మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులు సాంబశివరావ్ మాట్లాడుతూ ఈ నెల 15 న ప్రభ ఉత్సవ వేడుక సందర్భంగా శ్రీ భ్రమరాంబిక గుడి దగ్గర కూడా అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు పై దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామనిహెచ్చరించారు.మాదిగలపై దాడులు చేస్తే ఊరుకునేదే లేదని విమర్శించారు.ఇలాగే కొనసాగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాది ఐక్యవేదిక నాయకులు ఉల్పర శ్రీరాములు. శంకర్ మాదిగ. ముద్దుల మల్లయ్య. మీసాల ప్రభాకర్. కొంకి విజయ్. బుద్ధుల కృష్ణ అంతటి రామకృష్ణ. గాలిగూటి జగదీష్. సిహెచ్ సుధాకర్. సౌట మహేష్.బు అంకూరి శ్రీశైలం.ద్దుల శంకర్. చింత చందు. గాలిముడి రాము. గాలిమూడి సైదులు. గుంపాల శేఖర్. ఇంజమూరి మల్లేష్. బొల్లె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవిని దూషించిన వారిని శిక్షించాలి
### - హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్. రాంబాబు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం రోజు మద్దూరులో సరస్వతి మాతను దూషించిన వారిని చట్టపరంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ రాంబాబు డిమాండ్ చేశారు.చదువుకున్న ప్రతి ఒక్కరు సరస్వతి మాతను చదువుల తల్లిగా భావించి పూజిస్తారనిఅన్నారు. అలాంటి సరస్వతి మాతను కించపరుస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పరుశ పదజాలంతో దూషించిన వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలనఅన్నారు, మద్దూర్లో జరిగిన సంఘటనను నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బజ రంగ్దళ్, విశ్వహిందూ పరిషత్,దుర్గా వాహిని, హిందూ ఐక్యవేదిక కార్యకర్తలు మంగళవారం నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి వినతి పత్రాన్ని అందజేశారు విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్,ఉపాధ్యక్షులు కన్న శివకుమార్ గౌరవ అధ్యక్షుల కేతన్ రఘు, ఆర్ ఎస్ ఎస్ నగర సంఘ్ చాలక్ మదన్ మోహన్ రెడ్డి ,బజరంగ్దళ్ అధ్యక్షులు శ్రవణ్, నీరటి వెంకటేష్,ఆకాష్ వీరేష్, నితీష్, జంగం శేఖర్ ,అనిల్ రెడ్డి ,మల్లేష్,ఆంజనేయులు, దుర్గా వాహిని సభ్యులు సురే ఖ రాంబాబు, లలిత, కవిత లు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాన్ని, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ
### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**అచ్చంపేట మేజర్ న్యూస్** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలంలోని రామగిరి (చెంచు గూడెం) అంగన్వాడీ కేంద్రం, మరియు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.బల్మూరు మండలంలోని రామగిరి, చెంచు గూడెం, అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా, కేంద్రంలో చిన్న పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, పాలు, గుడ్లను ఆయన వివరంగా పరిశీలించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని స్పష్టంగా అధికారులను ఆదేశించారు.కేంద్రంలో పనిచేసే అంగన్వాడీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేసే తాజా గుడ్లు, కూరగాయలు, పౌష్టికాహార పదార్థాలను పిల్లలతో పాటు బాలింతలకు, గర్భిణీలకు సమయానికి అందజేయాలని ఆదేశించారు. అంగనవాడి కేంద్రాలు సమాజంలో ఆరోగ్యకరమైన జీవన శైలిని స్థాపించడంలో, చిన్నారుల భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని. అంగన్వాడీ కేంద్రం అనేది చిన్నారుల ఆరోగ్యం మరియు వారి ప్రాథమిక అభివృద్ధి కోసం చాలా కీలకమైన స్థానం కాబట్టి, అందులో ఎటువంటి లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న విద్యార్థుల విద్య నైపుణ్యాలను పరిశీలించిన కలెక్టర్, పిల్లలు చూపించిన ఆసక్తి మరియు ప్రతిభకు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉత్సాహం మరియు నేర్చుకునే సామర్థ్యాలు ఈ కేంద్రాల ముఖ్య ఉద్దేశాలను ప్రతిబింబిస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం రామగిరి చెంచు గూడెం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, లను పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందించాలని సూచించారు. వంటగదిని తనిఖీ చేసి వంట పాత్రలు, వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పాఠశాల సిబ్బందిని విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ పాఠశాలలోని సౌకర్యాలపై దృష్టి సారించి, విద్యార్థుల కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వారికి విద్యా విషయక అవసరాలు మరియు ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 100 శాతం ఉండేలా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు పాఠశాల నుంచి నైపుణ్యాలతో పాటు స్వచ్ఛమైన పౌష్టికాహారాన్ని పొందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇటీవల డైట్ చార్జీలను పెంచి కొత్త మెనూ అందుబాటులోకి తెచ్చిందని, ఆ మేరకు రోజు వారీ ఆహారాలను అందించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం తప్పనిసరిగా ఉండాలని అధికారుల్ని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తమ సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకురాగా, వీలైనంత త్వరగా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,అధికారులను, ఆదేశించారు.కలెక్టర్ వెంట డి డబ్ల్యూ డి అధికారి సిడిపిఓ దమయంతీ, తహసిల్దర్ ఎంపీడీవో రాఘవులు ,సూపర్ వైజర్ నిర్మల ,అంగన్వాడి టీచర్ పోషమ్మ,తదితరులు ఉన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరు పాటించాలి
### - స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరు పాటించాలని స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన కూడలిలో కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, మై భారత్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15 మంది స్వచ్ఛంద ట్రాఫిక్ వాలంటర్స్ ను ఎంపిక చేసి టి షర్ట్స్, కాప్స్ పంపిణి చేశారు, అనంతరం బస్ స్టాండ్ నుంచి పాలమూరు చౌరస్తా వరకు ట్రాఫిక్ నియమాల పై నినాదాలతో ర్యాలీ నిర్వహించార, అనంతరం చౌరస్తా లో వాహన దారులకు హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీట్ బెల్ట్ ధరించాలని సూచనలు తెలిపారు, యువత స్వచ్ఛందంగా ముందుకు వొచ్చి ట్రాఫిక్ నియమాలను ప్రజలకు తెలియపర్చడం వలన ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు, యువత మద్యం ,మత్తుకు అలవాటు పడి అధిక వేగంతో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దని 18సం ధాటిని ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గా ప్రసాద్, నర్సింహా, సేవ బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, అజయ్, కళాశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ,పిహెచ్సిలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల పరిశుభ్రతపై అసంతృప్తి



**నవాబుపేట్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.కే జీబీవీలో వంట గదులు,వంట సామాన్లు భద్రపరిచే గదులను,పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు, పదవ తరగతి విద్యార్థినిలకు బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని పేర్కొన్నారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రవణ్ కుమార్తో ఆస్పత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి బయటి పరిసరాలు పరిశుభ్రంగా లేనందున అసంతృప్తి వ్యక్తం చేశారు.నవాబుపేట్ స్థానిక పంచాయతీ కార్యదర్శికి ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని సూచన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్,తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ నాగ్యా నాయక్,ఎంపీఓ భద్రూ నాయక్,డిటి గాయత్రి,కేజీబీవీ ఎస్ఓ మాధవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
### - బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామాంజనేయులు డిమాండ్ చేశారు. నారాయ ణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ భవన్లో మంగళ వారం జరిగిన బీసీ ఐక్యవేదిక నారాయణపేట జిల్లా కార్యవ ర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల్లో మేనిఫెస్టో పెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ స్థానిక సంస్థల రిజర్వేషన్లు తదితర అంశాల ను అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి బీసీ ప్రజానీ కం ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. బలహీన వర్గాల ఆశీర్వాదంతో గద్దెనెక్కిన సి ఎం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమ లు చేసి బీసీ ప్రజల మన్నన లు పొందాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా తగ్గిస్తే బీసీ ఐక్య వేదిక గ్రామీణ క్షేత్రస్థాయిలో బీసీలను చైతన్యం చేసి కాంగ్రెస్పార్టీని చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి. జి.రంగప్ప యాదవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. కుమ్మరి రాజు. నారాయణపేట జిల్లా అధ్య క్షులు రాజశేఖర్ జిల్లా కార్యద ర్శి. సత్యనారాయణ వెంకటన్న వీరేష్ ,రాములు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు వాటర్ ట్యాంకును అందజేసిన కేవిఎన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు నీటి సమస్య తీరుటకై రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి మంగళవారం వాటర్ ట్యాంకును అందజేశారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం వాటర్ ట్యాంక్ లేక నీటి సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కెవిఎన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తన వంతు సాయంగా ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ట్యాంకును పాఠశాలకు అందజేశారు. దీంతో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా బాలాజీ సింగ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, కల్వకుర్తి డిపో అధ్యక్షునిగా కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్ ను ఎన్నుకున్నారు, ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల సమస్యలపై కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గజమాలతో వారిని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇండియా తరపున సెలెక్ట్ అయిన కె.బి ప్రభాకర్‌కు ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** బోర్డర్ ఆఫ్ డిజేబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున సెలెక్ట్ అయిన ప్రభాకర్ కు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు %ంవ్రుఅఐ ఖ శ్రీఅటఐ అన్రశ్% ఫౌండర్ బాధగోని మానస గౌడ్ తెలిపారు ఫిబ్రవరి 14 నుండి 18వ తేదీ వరకు నేపాల్‌లో జరగబోయే టి20 2%శీంఅ% మ్యాచ్లకు ఎంపిక కావడం పట్లహర్షం వ్యక్తం చేస్తూ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ఎదుగుదలకు ఆర్థికంగా అండగా ఉంటారని తెలిపారు 50వేల రూపాయలు నగదు బహుమతి 25వేల విలువగల ప్రొఫెషనల్ క్రికెట్ కిట్టు ను ప్రభాకర్ కు అందించారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బెంజిమెన్ హోజు నాగరాజు హరి క్రీడాకారులున్నారు

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేత



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కళాభవన్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి,కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి,రఘురాం గౌడ్, రహీం, కుమ్మరి రాజు, నాయకులు మినాజ్, నిత్యానందం, బుర్ల వెంకటయ్య, బుక్కు వెంకటేశం, భాస్కర్ రెడ్డి, పెద్ది బాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలి : జోగులాంబ జోన్ డి.ఐ.జి.ఎల్ కే చౌహన్





**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** నేటి నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు కరీంనగర్‌లో జరిగే 3వ తెలంగాణ పోలీసు గేమ్స్, స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనుటకు జోగులాంబ జోన్-7 జోనల్ టీమ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్లు సంబంధిత క్రీడా దుస్తులను జోగులాంబ జోన్-7 డి.ఐ.జి ఎల్.ఎస్. చౌహన్ అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో తనలో ఉన్న నాయకులను కనబరిచి విజేతలు నిలవాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల ఆసక్తిని పెంచడం శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. క్రీడలు మనోబలాన్ని పెంచడమే కాకుండా, దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తాయని తెలిపారు. పోలీసు అధికారుల శారీరక మానసిక ఆరోగ్యం ఒత్తిడిని నియంత్రించుకోవడానికి క్రీడలు ముఖ్యమైన పాత్రను పోషిస్తాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో 20 ఈవెంట్లలో 87 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. క్రీడలలో ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో జోన్‌కు గౌరవాన్ని తీసుకురావడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఇతర పోలీసు అధికారులు, ఎంపికైన క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్‌క్లినిక్‌ను ప్రారంభించిన ఇందిరా




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార అధికార సంస్థ, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి డి. ఇందిరా మంగళ వారం ఓపెన్ సెల్టర్ ఫర్ బాయ్స్ హోమ్, మహబూబ్ నగర్ ను సందర్శించారు అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. అనంతరం లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు. ఆపదలో ఉన్న పిల్లలను రక్షించడం, పునరావాసం కల్పించడం కోసం ఆపరేషన్ స్మైల్ %శ×% రిస్క్‌లను తప్పనిసరిగా నివేదించడం జరిగినది. దీని ద్వారా మనం పిల్లలు ఎక్కడైనా బాల కార్మికులుగా కనిపించిన, హెూటళ్ళ లోనైన, బట్టల షాప్ లోనైన వెట్టి ఛాకిరి పనులు చేస్తూ కనిపించిన పిల్లలను రక్షించాలి ఓపెన్ సెల్టర్ బాయ్స్ హెూమ్ లో చేర్పించాలని అన్నారు మరియు అక్కడ ఆపరేషన్ %శ ×% స్మైల్ రెస్క్యూ ద్వారా చేర్పించినా నలుగురు పిల్లలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఎల్ఎస్‌యుసి కమిటీ మెంబర్స్ చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్,2024 గురించి మాట్లాడినారు. విద్యాహక్కు చట్టం గురించి, బాలల హక్కుల, బాల్య వివాహాల గురించి, %ౌశీఞంశీ% ఆక్ట్ గురించి మాట్లాడినారు మరియు జువెనైల్ జస్టిస్ బోర్డు గురించి కూడా తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ యాదవ్, అడ్వకేట్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ యాదవ్ ,స్కూల్ ప్రిన్సిపాల్ భగవంతు, బాపి రెడ్డి , లెక్చరర్స్, బాలురు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ నుండి అప్పక్‌పల్లి బీటీ రోడ్డు పనులుత్వరగా పూర్తి చేయాలి

### - కలెక్టర్‌ను కలిసిన సీపీఎం నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కోటకొండ నుండి అప్పక్ పల్లి వరకు బిటీ డబుల్ రోడ్డు పనులు అర్ధంతరంగా నిలిపివేసిన రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తి పట్నాయక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుండి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంకు వయా కోటకొండ -కోయిలకొండ నుండి వెళ్లే రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మాణం చేయుటకు 2023 సంవత్సరంలో మంజూరై గత సంవత్సరంలో కోయిలకొండ నుండి వింజమూరు వరకు నిర్మాణం చేయడం జరిగింది. కోటకొండ నుండి అప్పక్ పల్లి వరకు రోడ్డు నిర్మాణం ప్రారంభమై సంవత్సరం గడుస్తున్న రోడ్డు నిర్మాణం పూర్తి కావడం లేదు. రోడ్డు మొత్తం తవ్వి ఉంచడం వల్ల ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుంది. ముఖ్యంగా ఆటో, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులకు గతుకుల రోడ్డు వల్ల నడుముల నొప్పులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. మోటార్ వెహికిల్స్ రిపేరుకు గురి అవుతున్నాయి. దుమ్ము, ధూళి వల్ల నిమోనియా, హస్తమ తదితర వ్యాధులకు గురవుతున్నారు. రోడ్డు గుంతల మయంతో ఉండడం వల్ల బస్సుల ట్రిప్పులను కూడా తగ్గించడం జరిగింది. దీంతో కళాశాల విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు యాక్సిడెంట్లకు గురై చేతులు విరగడం జరుగుతుంది. కాంట్రాక్టర్ అర్ధంతరంగా నిలిపివేసిన బీటీ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటకొండ గ్రామ మాజీ సర్పంచ్ జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సునీత, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు హాజీ మల్లంగ్, పట్టణ కార్యదర్శి కెంచె నారాయణ, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నర్సింలు, భీమేష్, సుధాకర్, మిట్టె కాశీనాథ్, రాజు, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు మంగళ వారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్ వాహనాలు 6 మందికి ,షెడ్యూల్డ్ తెగల వారికి 17 మందికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్‌కు, మారుతి డిజైర్,ఇతర వాహనాలకు, పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్ రెడ్డి, ఎల్.డి.యం.భాస్కర్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రీన్ ఇండస్ట్రియల్ సెజ్‌లో రా వాటర్ సరఫరా పై సమావేశంలో చర్చించారు.గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వెల్ఫేర్ అసోసి యేషన్ టి.జి. ఐ.ఐ.సి.సి అండ్ ఎం.డి కి,పరిశ్రమల శాఖ జి.ఎం.కు మిషన్ భగీరథ ద్వారా రా వాటర్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ట్లు వారు నివేదించారు.ఈ అంశంపై సమావేశం లో చర్చించారు.టి.జి. ఐఐసి ద్వారా వాటర్ సరఫరా కు కావలసిన నిధులు త్వరగా మంజూరు చేస్తే పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం డిజిటల్ ప్లాట్ ఫాం ను ప్రారంభించిందని,ఈ సంస్థ ఉద్యోగార్థులు,ఉద్యోగ దారుల మధ్య వారధి గా పని చేస్తుందని ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు మంగళవారం డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఉద్యోగాలు కోరే నిరుద్యోగులు,ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు www.tsdeet.com నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయి ఎక్స్పోర్ట్ కమిటీ సమావేశం జిల్లా స్థాయి ఎక్స్పోర్ట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు,కమిటీ సభ్యులతో జిల్లాలో ఎగుమతి కి అవకాశం ఉన్న వస్తువులు చర్చించారు. జిల్లాలో ఎగుమతికి బంగిన పల్లి మామిడిపండు ను సమావేశం లో నిర్ణయించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి డైరెక్టర్ జనరల్ ఫారెన్ ట్రేడ్ హైద్రాబాద్ కు,కమిషనర్ కు పరిశ్రమల శాఖ కి పంపించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఎస్.జి.ఎఫ్ అండర్-14 సాఫ్ట్ బాల్ జిల్లా బాల బాలికల జట్లు పయనం



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 29 నుండి 31వ తేదీ వరకు 68వ తెలంగాణ స్కూల్ గేమ్స్ అండర్ 14 సాఫ్ట్ బాల్ బాల బాలికల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనుటకు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా అండర్ 14 సాఫ్ట్ బాల్ బాల బాలికల జట్లు బయలుదేరాయి. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఫోటో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వహక కార్యదర్శి డాక్టర్ శారద బాయి, సీనియర్ వ్యామ ఉపాధ్యాయుడు వేణు పాల్గొని జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో విజేతలుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేందర్, నాగరాజ్, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీఎస్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** యం.వి.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అర్థశాస్త్రం విభాగం అభ్యర్యంలో మంగళవారం విద్యార్థులుకు క్షేత్రస్థాయి పర్యటనను నిర్వహించింది. పట్టణంలోని జల్లా కేంద్ర సహకార బ్యాంక్ ను విద్యార్థులు సందర్శించి వ్యవసాయ రుణాలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు వ్యవసాయ దారులకు ఏ విధంగా లభిస్తాయో బ్యాంక్ అధికారులు విద్యార్థులకు వివరించారు.గ్రామ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా స్థాయి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, రాష్ట్రస్థాయిల బ్యాంకు రైతుల పురోభివృద్ధికి వ్యవసాయ రుణాలను మంజూరు చేస్తుంటామని అధికారులు వివరించారు. డి సిసిబి ఇన్ ఛార్జ్ ,సీఈ డి పురుషోత్తం ,రమేష్ కళాశాల అర్థశాస్త్రం విభాగం అధిపతి డా. యం. మల్లికార్జున్, అధ్యాపులు జి జాయ, ఆఫ్రిన సుల్తానా, ఔ. నరసింహులు శివప్రసాద్, విద్యారులు పాల్గొన్నారు.

## రబ్బి అండర్ 15 జిల్లా జట్టుకు ఎంపిక



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు అదిలాబాద్ మంచిర్యాలలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రబ్బి బాల బాలికల చాప్ ఫ్రెండ్షిప్ పోటీలలో పాల్గొనుటకు మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో మహబూబ్‌నగర్ జిల్లా రబ్బి బాల బాలికల జట్లకు ఎంపికలు నిర్వహించినట్లు మహబూబ్‌నగర్ జిల్లా రబ్బి సంఘం ప్రధాన కార్యదర్శి నిరంజన్ రావు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 50 మంది బాలబాలికలు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ ఎంపికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ డి.వై.ఎస్.ఓ శ్రీనివాస్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి కురుమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, జిల్లా నెట్ బాల్ సంఘం కోశాధికారి సోహెల్ ఉల్ రెహమాన్ ఖాన్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సన్మాంచిన మద్దూరు ముదిరాజ్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** పాలమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయకుమార్ ను మంగళవారం ఉమ్మడి మద్దూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొన్నపు రం రవినీడిజింత విజయ్ వత్తు గుండ్ల శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు

## సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** స్వాతంత్ర ఉద్యమకారుడు తెలంగాణ రైతంగ సాయిధ పోరాట యోధుడు సుద్దాల హనుమంతు పేరుతో చేపట్టబోయే సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 5, 6 తేదీల్లో నిర్వహించనున్న సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్లను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మూడా, మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్లు మల్లు నరసింహారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, ఆనంద్ కుమార్ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను, యువతను చైతన్యం చేయాలనే మంచిఆలోచనతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక అధ్యక్షులు బెక్కం జనార్ధన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి, ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, రాము లు, కార్యదర్శి ఎన్.బాలచంద్రుడు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి దేవాలయ భూముల విషయంలో సెక్యూరిజం పాటించే అవసరం లేదా?

### - సౌర విద్యుత్ పేరుతో దేవాలయ భూముల దండుకుంటున్నారు - బిజేపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రతిరోజు సెక్యులర్ భజన చేసే కాంగ్రెస్ పార్టీ అధినేతగా రాష్ట్ర ముఖ్యమంత్రికి దేవాలయ భూముల విషయంలో సెక్యూరిజం పాటించే అవసరం లేదా అంటూ రాష్ట్ర సీఎంకు రఘువీర్ యాదవ్ సూటి ప్రశ్న వేశారు. గతవారం రాష్ట్ర ప్రభుత్వ తరపున రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి రాష్ట్రంలోని దేవాలయ భూముల్లో సౌర విద్యుత్తు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని జీవోలు జారీ చేసినారు. ఒకవైపు దేవాలయ భూములను రక్షిస్తాము అంటూనే మన రాష్ట్రంలో కేవలము హిందూ దేవాలయ భూముల ను మాత్రమే టార్గెట్ గా చేసి సౌర విద్యుత్ కేంద్రాలను అభివృద్ధి మంత్రము పేరిట దేవాలయ భూములను వాడుకోవడం అమ్ముకోవడము రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పెరిగిపోయింది. భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి వ్యతిరేకం కాదు కానీ ఆ పేరిట హిందువులకు సంబంధించిన హిందుత్వానికి సంబంధించిన దేవాలయ భూములను ఆక్రమించుకోవడం అమ్ముకోవడము అనే కెసిఆర్ బాటను మాత్రమే నమ్ముకోవడము వల్ల రేవంత్ రెడ్డి ని వ్యతిరేకిస్తున్నాం. ఈ రాష్ట్రంలో దేవాలయ భూములు మాత్రమే లేవు అభివృద్ధి కోసం అవసరమైతే దేవాలయాలకు మించి బోర్డు కింద అత్యధికంగా భూములు ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి నగరంలో క్రిస్టియన్ మిషనరీల పేరిట వేలాది ఎకరాల భూములు ఉన్నాయి ఇది అందరికీ తెలిసిన విషయం. మరి ప్రభుత్వము అభివృద్ధి కోసమైనా మరే ఇతర అవసరాల కోసమైనా గత 70 సంవత్సరాలుగా దేవాలయ భూములను మాత్రమే తీసుకున్న విషయము సర్వసాధారణం. దేవాలయాల భూముల్లో అభివృద్ధి పేరిట ఆక్రమించడం కానీ అమ్ముకోవడం కానీ చేయరాదని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఒకవేళ చేయవలసి వచ్చేస్తే దేవాలయ భూములతో పాటు వాటికి సమానంగా రాష్ట్రంలోని వక్త భూములు మరియు క్రిస్టియన్ మిషనరీల అధీనంలో ఉన్న భూములను వారి పేరిట లీజు పేరిట ఉన్న భూములను వాడుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ అధినేతగా ఆ పార్టీ హిందువులకు హిందుత్వానికి చేసిన చేసిన నష్టాన్ని పూరించడానికి గాను ఈరోజు హజ్ యాత్రలకు సబ్సిడీలను గాని గ్రాండ్లను గాని క్రిస్టియన్లకు క్రిస్మస్ గిఫ్టుల రూపంలో ఇస్తున్న నిధులను వారే చెప్తున్న విధంగా సెక్యులరిజం పరిట వెళ్లాలంటే అదే రీతిలో హిందువులకు తిరుపతి అయోధ్య కుంభమేళా తదితర ఉత్సవాలకు రవాణా ఖర్చులను గ్రాంట్లను విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.

## ప్రతివిద్యార్థి అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని చదవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సూచించారు. జడ్పీహెచ్ఎస్ (హరిజనవాడ) పాఠశాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, స్టేజ్ ఓపెనింగ్, షూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనురుద్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు . విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. పేద విద్యార్థులందరూ చదువుకొని ఆ మహానుభావుడిలా పైకి రావాలన్నారు. తన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి షూ పంపిణీ చేస్తున్నానని గుర్తు చేశారు. అతి త్వరలో నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించుటకు సిఎస్ఆర్ నిధులను సమకూరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్ సుంకసారి రమేష్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తంగేళ్ల జ్యోతి, వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, విగ్రహ దాత , ప్రధానోపాధ్యాయుడు కె .గోవింద నాయక్ , జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి మంజులా దేవి, కౌన్సిలర్లు , పార్టీ నాయకులు , వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**నర్వ మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం నర్వ మండలం పతేర్చేడ్ గ్రామంలో ఉన్న జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్థానిక ఎస్సై కురుమయ్య అధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాలు గురించి, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ రహదారుల పై వాహన దారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ సైన్ బోర్డ్ ను గమనిస్తూ వెళ్ళాలని అన్నారు. రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. వాహనదారులు రోడ్డుపై వెళ్తున్నప్పుడు పరిమిత వేగంలో వెళ్లాలని, ద్వి చక్ర వాహనా దారుడు ఎల్మెంట్ ధరించాలని, కార్లలో ప్రయనిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు.అనంతరం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఉచితలకు ఆశతో మోసపోవద్దు అని, ఈ మెయిల్ లేదా మెసేజ్ లో సామాజిక మాధ్యమాల్లో ప్రకటన కనిపించిన జాగ్రత్త పడండి అని, బ్యాంకులో ఇటువంటి అత్యవసర మార్గాన్ని సృష్టించి మిమ్మల్ని సైబర్ నేరగాళ్లు మోసాగిస్తారని గుర్తించాలని అన్నారు, పాన్ కార్డు ను అప్డేట్ చేసుకోవడం కోసం క్రింది లింక్ ను క్లిక్ చేయండి లాంటి మెసేజ్ లకు ఎవరు కూడా స్పందించవద్దు అని సూచించారు. కస్టమర్ కేర్ నంబర్ గూగుల్ లో వెతకవద్దు, మీకు లాటరీలు తగిలినాయి, మీ కు లోన్స్ ఇస్తామని, తక్కువ ధరకే ఆన్లైన్ లో వస్తువులు వస్తాయని ఇలా అనేక రకాలుగా మోసాలు జరుగుతాయని కాబట్టి అపరిచిత వ్యక్తులు నుండి కాల్స్ వచ్చినప్పుడు వారి నుండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా బాధితులు సైబర్ నేరం నకు గురైన వెంటనే 1930కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్నా వెంటనే పోలీసువారి డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని ఎవరైనా గుట్కాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసువారికి తెలపాలని, బాల్య వివాహాలు చేయడ%శీ% వల్ల మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, జరిగే నష్టాల గురించి ఎస్సై తెలియజేశారు.ఎవరైన మొబైల్స్ ను పోగొట్టుకున్నాప్పుడు సీఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం గురించీ తెలియజేసారు.ఎవరైనా మహిళలు, విద్యార్థినీ లు వేధింపులకు గురైతే 100 కు ఫోన్ కాల్ లేదా ఎస్సై నెంబర్ 87126 70410 ఈ నెంబర్ కు వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్య%శీ%గా ఉంచుతాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌కు వ్యతిరేకంగా నిరసన



**వంగూరు మేజర్‌న్యూస్.** మండల కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం ఉపాధ్యాయులు యూనిఫైడ్ పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా జీవో ప్రతులను కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సైదులు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా సిపిఎస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేసే యుపిఎస్ వల్ల ఇంకా నష్టాలు ఎక్కువగా ఉంటాయని తెలుపుతూ ఓపిఎస్ ను మాత్రమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అనంతరం సిపిఎస్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సుధారాణి మల్లేష్ జంగయ్య ఉదయ్ తిరుమలేష్ ఫిరోజ్ ఆంజనేయులు అంజమ్మ సునీత అనిత పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదిగల లక్ష డప్పులు,వేల గొంతుల సభని విజయవంతం చేయండి

### - మండల యువ నాయకులు అలేటి స్వామి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 7 న హైదరాబాదులో నిర్వహించే మాదిగల లక్ష డప్పులు, వేల గొంతుల మహాసభని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల యువ నాయకులు ఆలేటి స్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో మాదిగల ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 30 సంవత్సరాల నుండి మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలంటే వర్గీకరణ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 7 తారీఖున మాదిగల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు వేల గొంతుల సభను విజయవంతనికి అధిక సంఖ్యలో గ్రామాల నుండి వేలాదిగా తరలి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ మాదిగ నాయకులు విష్ణు, సాయిబాబు, మహేష్ రామకృష్ణ, జగన్, కురుమయ్య రాములు శివరామకృష్ణ స్వామి,కరుణాకరన్ రాము తదితరులు పాల్గొన్నారు.

## యూజీసీ పే స్కేల్స్ అమలు పరచాలి

### -పీ యూ అధ్యాపకులు



**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పీయూలోని పీజీకాలేజీ ముందు తెలంగాణ రాష్టం లో 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న 1445 మంది ఒప్పంద అధ్యాపకులకు వెంటనే యూజీసీ పే స్కేల్స్ అమలు పరచాలని భోజన విరామ సమయం లో నల్ల బ్యాడ్జెస్ తో నిరసన వ్యక్తం చేసిన అధ్యాపకులు.ఈ సందర్బంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ,ఉన్నత చదువులు చదివి యూనివర్సిటీ నే నమ్ముకొని చాలీ చాలని జీతం తో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్స్ అమలు పరిచి, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో డా రవి కుమార్, డా ప్రభాకర్ రెడ్డి, డా సుదర్శన్ రెడ్డి, డా గౌస్ మొయిండ్దీన్, డా ఈశ్వర్ కుమార్, డా జ్ఞానేశ్వర్,డా రవికాంత్, డా సోమేశ్వర్, డా ప్రదీప్ డా రామ్మోహన్,డా మధు డా కల్పన, డా చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన ఎస్ఐ శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల ఎస్ఐ శ్రీహరి నూతనంగా వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చాంతో సన్మానించారు ఎస్ఐ ని కలిసిన ధరూర్ మండల సీనియర్ నాయకులు పటేల్ శ్రీనివాసులు, ప్రహ్లాద్, అంగడి ఆంజనేయులు, గుడ్డెం దొడ్డి నర్సిములు తదితరులు ఉన్నారు

## నాగనూల్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మండలంలోని నాగనూల్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ దేవ సహాయం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. కోడిగుడ్లు బాగున్నాయో, చెడిపోయాయో అని తనిఖీ చేస్తూ నాణ్యతను నీటితో నిండి ఉన్న గిన్నెలో వేసి పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. స్టోర్ రూమ్ లో గోధుమ పిండి, ఇతర ప్యాకెట్లు తెరిచి ఉండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్, వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన పక్షంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట డిఇఓ రమేష్ కుమార్, గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి కేజీబీవీ పాఠశాలల పర్యవేక్షణ అధికారిని శోభారాణి తదితరులు ఉన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం హర్షనీయం,స్ఫూర్తిదాయకం

### - ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రజా సేవకు గుర్తుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకలు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం రావడం శుభ పరిణామమని, మాదిగ జాతియవత్తుకు, దేశంలోని వివిధ కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకులకు స్ఫూర్తిదాయకం, హర్షనీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాదిగల ఏబిసిడి వర్గీకరణ సాధించేడమమే అంతిమ లక్ష్యంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయడానికి గ్రామాలలో సన్నాహక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నలభై ఏళ్ల ప్రజా జీవితం 30ఏళ్ల సామాజిక ఉద్యమంలో అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పారని, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల,తెల్ల రేషన్ కార్డుదారుల బతుకులకు పెద్దదిక్కై, ఆడబిడ్డలకు సాంఘిక భద్రత కల్పించే గొప్ప మానవతావాదిగా మందకృష్ణ మాదిగ చేసిన సామాజిక ప్రజా సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మాదిగ జాతి తరపున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కోట్లాదిమంది పీడిత తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా గత 40 ఏళ్లుగా ప్రజా జీవితంలో నిస్వార్థంగా సేవ చేస్తూన్న మార్గదర్శి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హైదరాబాదులో నిర్వహించే వేయి గొంతులు లక్ష డప్పుల సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఈనెల 30న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొనాలని సూచించారు.

## జనరల్ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని దళిత సంఘాల జేఏసీ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వెంటనే ప్రారంభించాలని దళిత సంఘాల జేఏసీ ప్రతినిధులు ఎం కురుమయ్య సింగిరెడ్డి పరమేశ్వర్ పాతూరు రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం డిఆర్ఓ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో గత మూడు నెలలుగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చేయడం లేదని ఫలితంగా పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కుటుంబ నియంత్రణ, పాటించాలని ప్రభుత్వం చెబుతుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయకపోవడం సరైనది కాదన్నారు. ఎంతోమంది పేదలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసంపేర్లు నమోదు చేసుకుని, నెలల తరబడి, ఎదురుచూస్తున్నారని, సంబంధిత అధికారులను కలిసి ఆపరేషన్లు ఎప్పుడు చేస్తారని అడిగితే, నీకు అంత తొందరగా ఉంటే ప్రైవేట్ హాస్పిటల్లో, చేయించుకోండని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పిలిచినప్పుడు రావాలని బాధిత మహిళలను బెదిరిస్తున్నారని వివరించారు. విషయం ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక బాధిత మహిళలు నరక యాతన అనుభవిస్తున్నారని తెలిపారు.

## ప్రజాపాలన నాలుగు పథకాల లబ్ధిదారులకు ప్రెసిడెంట్లను అందజేత



**గుండుమల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26న ప్రజా పాలన భాగంలో ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన క్రమంలో గుండు మాల్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి లో నాలుగు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ఇవ్వగా మిగిలిన వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రం రెడ్డి అధికారులతో కలిసి ప్రెసిడెంట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు-131, రేషన్ కార్డులు-13, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా-11, రైతు భరోసా-468 మంజూరు కావడం జరిగిందని అన్నారు. గ్రామంలో ఇంకా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రేష్మా రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సత్తయ్య, ఏఈఓలు తిరుపతి, నరేందర్, హర్షవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చంద్రకాంత్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత -ఉపకులపతి ఆచార్య జీఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలోని కొల్లాపూర్ పీజీ సెంటర్‌లో సోషల్ వర్క్ విభాగ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిరాభివృద్ధి అనే అంశంపై రెండు రోజులు అంతర్జాతీయ సదస్సును మంగళవారం ప్రారంభించారు. ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి అందరూ పాటుపడాలని, పర్యావరణాన్ని పరిరక్షించకపోతే భవిష్యత్తులో ఆక్సిజన్ సిలిండర్లు పెంటబెట్టుకొని తిరిగాల్సి వస్తుందని, సహజ వనరులను సంరక్షించుకోవాలని, చెట్ల పెంపకం ద్వారా, గ్లోబల్ వార్మింగ్ తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని సంరక్షించవచ్చునని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ మాట్లాడుతూ ,పర్యావరణ పరిరక్షణ కోసం రక్షించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు ప్రవేశపెట్టాలని అన్నారు. ప్రొఫెసర్ కె .పురుషోత్తం రెడ్డి ,ప్రొఫెసర్ రవీందర్ రేనా ,డాక్టర్ విజయలక్ష్మి ,కన్వీనర్ దేవరాజ్, విద్యార్థులు పత్ర సమర్పకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న రైతులు



**మదనాపురం మేజర్న్యూస్:** కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వచ్చి ఏడాది పూర్తయిన రైతు భరోసా ఇవ్వక మోసం చేస్తుందని టిఆర్ఎస్ యువ నాయకులు నాయిని రాము అన్నారు. యాసంగి పంట కైనా పంట పెట్టుబడికి అందుతాయి అనుకున్న రైతుల ఆశలు ఆవిరైపోయాయి రైతుభరోసా పై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వడం లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 26రిపబ్లిక్ డే సాక్షిగా అర్ధరాత్రి నుండి రైతుల ఖాతాలో వారి ఫోన్‌లో టింగ్... టింగ్... టింగ్... మెసేజ్లు వస్తాయి చూసుకోండి అని అన్నారు. కానీ రోజులు గడుస్తున్న రైతులకు రైతు భరోసా రావడం లేదు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు రైతు భరోసా అందించాలని నాయిని రాము కోరారు.

## 11.40 క్వింటాళ్ళు నల్ల బెల్లం పట్టివేత -సిఐ శివ శంకర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వాహనాల తనిఖీల్లో 11.40 క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టుకోవడం జరిగిందని సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి సమయంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గుర్మిట్కల్ నుండి మహబూబ్ నగర్ వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో నల్ల బెల్లం ఉన్నట్టు గుర్తించి విచారించగా కిరణ్, రాజు అనే వ్యక్తులు గుర్మిట్కల్ హనుమాన్ నాయక్ అనే వ్యక్తి వద్ద బెల్లం కొనుగోలు చేసి మహబూబ్ నగర్ తీసుకెళ్తున్నామని తెలిపారు. అట్టి నల్ల బెల్లం 38 బ్యాగ్ లు, 11.40 క్వింటాళ్ల ఉండగా వాటి విలువ 1,14,000/- రూపాయలు ఉంటుందని నల్ల బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహన డ్రైవర్ కిరణ్ పట్టుకోగా రాజు పారిపోయాడని తెలిపారు. అట్టి వాహనాన్ని సీజ్ చేసి బెల్లం అమ్మిన వ్యక్తి హనుమాన్ నాయక్ మరియు కిరణ్, రాజు ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ మీడియా ఇన్చార్జి శేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల సాధనే లక్ష్యంగా ఆటపాటలతో తన గొంతుకతో ప్రజలకు చైతన్య పరిచిన మహనీయుడు గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వమని బండి సంజయ్ చెప్పడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు, గద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు, ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు జక్క గోపాల్, భోజయ్య, రజిత సుకుమార్, గోపాల్, రవి, వెంకటయ్య, శంకర్, పాండు, ఉన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ : అంచలంచలుగా ఎదిగిన అమరచింత వాసి



**అమరచింత, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల అమరచింత మండల కేంద్రంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీలో రాత్రి 7:30 గంటలకు సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఊరేగింపు చేస్తూ బాణసంచా కాల్చారు. అమరచింత పట్టణానికి చెందిన జాన్ వెస్లీ విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో ఉండి ప్రజా సమస్యలపై, కార్మిక కర్షక ఉద్యమాలలో పోరాటం చేసిన చరిత్ర గలదు. సంగారెడ్డిలో జరిగిన సిపిఎం పార్టీ 4వ మహాసభలలో జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు. సిపిఎం పార్టీ లో అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల వివిధ రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు కేజే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు హెచ్. బి. రాజేందర్ సింగ్, నాగభూషణం గౌడ్, నరసింహులు గౌడ్, బాలరాజు, సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్ లు అభినందనలు తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జీఎస్ గోపి, మండల నాయకులు ఆర్.ఎన్. రమేష్, వెంకటేష్, అజయ్, బుచ్చన్న పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యక్తిగత సమాచారం ఎవరికీ ఇవ్వొద్దు



**బిజినేపల్లి మేజర్‌న్యూస్:** ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వొద్దని ఎస్సై కే. శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఆన్లైన్ బ్యాంకింగ్ వ్యవస్థ వచ్చిన తర్వాత సైబర్ దొంగల దోపిడీ పెరిగిందన్నారు. బ్యాంక్ నుంచి ఫోన్ చేశామని, మీకు బహుమతులు వచ్చాయని లేదా వివిధ రకాలుగా ఫోన్ చేసి మభ్యపెట్టి వ్యక్తిగత సమాచారం తీసుకొని దోచుకుంటున్నారన్నారు. ప్రతీ ఒక్కరు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరి కైనా ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే సీసీ కెమెరాల ఆవశ్యకతను, ట్రాఫిక్ రూల్స్ పాటించడం, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. చట్టాలపై అవగాహన కల్గి ఉండి చట్ట పరిధిలో శాంతియుత జీవనం సాగించేందుకు ప్రతీ ఒక్కరు పోలీసులకు సహకరించాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ఆంజనేయులు, ఏఎస్ఐలు శ్రీనివాసులు, సయ్యద్ అలీ, రవి నాయక్ ఉన్నారు.

## విద్యార్థి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**గోపాల‌పేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఏదుట్ల గ్రామానికి చెందిన ఎనిమిదవ తరగతి చదువుతున్న భరత్ అనే విద్యార్థి సోమవారం ఉదయం హఠాన్మరణం కావడంతో మంగళవారం హెచ్ఎం రమాకాంత్ తో పాటు ఉపాధ్యాయులు గ్రామానికి వెళ్లి ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలు అంద చేశారు భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు విద్యార్థి తల్లిని కుటుంబ సభ్యులను ఓదార్చారు ఉపాధ్యాయులు నటరాజ్ ధర్మరాజు ఏ కురుమన్న యాదగిరి సంధ్య తదితరులు ఉన్నారు

## విద్యార్థికి నివాళులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో ఉంటూ జడ్పిహెచ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఏదుట్ల గ్రామానికి చెందిన భరత్ సోమవారం నాడు హఠాన్మరణం చెందడంతో మంగళవారం టిఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు మరణించిన విద్యార్థి భరత్ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని మృతికి కారణమైన వార్డెన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ టీఆర్ఎస్వీ మండల నాయకులు లాలు నాయక్ మన్సూర్ యాదయ్య నరేందర్ రామకృష్ణ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఆయాలు కావలెను

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** శిశు గృహ మహబూబ్ నగర్ నందు పిల్లల ఆలనా పాలన చూడడానికి ఆయాలు పని చేయుటకు ఆసక్తి ఉన్న వారు ఫిబ్రవరి 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్దుల శాఖ జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం ఒక ప్రకటనలో తెలిపారు కావున శిశు గృహలో ఆయాగా పనిచేయడానికి పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ చదివిన వాళ్లు 5 గురు అవసరం ఉందని తెలిపారు కావున పై అర్హతలు ఉన్న వారు మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్దుల శాఖ జిల్లా సంక్షేమ అధికారిణి కార్యాలయం, 36 రూమ్ నెంబర్,జిల్లా కలెక్టర్ కార్యాలయం,మహబూబ్ నగర్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన కురువ సాయన్న మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బిఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు ఎస్ శ్రావణ్ కుమార్ పరామర్శించి ఓదార్చి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో సిద్దిరాములు పానుగంటి కురుమయ్య ఏష మోని శేఖర్ మాసయ్య వంగూరి ఆంజనేయులు ఏర్పుల శీను నందిమల్ల యాదయ్య అనిల్ తదితరులున్నారు

## క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలుగు ముదిరాజ్ మత్స్య సహకార సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు ఆహ్వానం మేరకు, 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి,విశిష్ట అతిథులుగా ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,నవాబుపేట్ మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరలింగం,ముడా వైస్ చైర్మన్ పెద్ద విజయ్,క్యాలెండర్ ఆవిష్కరణ పాల్గొని తెలుగు ముదిరాజ్ మత్స్య సహకార సంఘం మహబూబ్ నగర్2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు,ముదిరాజ్ సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.

## చిట్టెం రామన్న జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** మక్తల్ తొలి శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జయప్రదం చేయవలసిందిగా నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి కోరారు. నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ఈనెలతేదీ 30 నా గురువారము ఉదయం 9 గంటలకు స్థానిక శ్రీ పరమటి అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం 11 గంటలకు తొలి శాసనసభ్యులు చిట్టెం రామన్న నివాసంలో కేక్ కట్ చేసి సన్మాన కార్యక్రమాలు ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నర్వ మండల సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, మండల మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ, గ్రామ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల మండల అధ్యక్షులు, మండల నాయకులు అన్ని గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు చిట్టెం అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## సరస్వతీమాతను దూషించిన వారిని చట్టపరంగా శిక్షించాలి

### - బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు మొనేష్ చారి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం 26 నా వంద్యాల లో సరస్వతి మాతను దూషించిన వారిని చట్టపరంగా శిక్షించి అయన పై కఠిన చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు మొనేష్ చారి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచదువుకున్న ప్రతి ఒక్కరు సరస్వతి మాతను చదువుల తల్లిగా భావించి పూజిస్తారని అలాంటి సరస్వతి మాతను కించపరుస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని అన్నారు అనంతరం బజరంగ్దళ్ ,విశ్వహిందూ పరిషత్, కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ఐ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ఉపాధ్యక్షులు శ్రీను విష్ణు అక్షయ్ పార్వతయ్య లాలప్ప వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

### - టియస్‌యస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్




**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని డిగ్రీ కళాశాలను టి యస్ యస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నివాస్ సందర్శించడం జరిగింది. డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులకు ఏ ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా మహిళ టీచర్లకి సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ ఓ రాష్ట్ర నాయకులు రఘు ముదిరాజ్, ఏ.సంపత్, సుధాకర్ టి ఎస్ ఎస్ ఓ మక్తల్ కమిటీ సభ్యులు శివ లీల, కల్పన, అనిత, రైమా, అనూష,పుష్పలత, సునీత, భువనేశ్వరి తదితరులు ఉన్నారు

# చిట్టెం రామన్న జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

### - బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హన్మంతు



**మక్తల్ మేజర్ న్యూస్** ఈనెల 30న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ కోరారు. మంగళవారం చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం ఉదయం పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటలకు రామ్మోహన్ రెడ్డి నివాసంలో కేక్ కటింగ్ సన్మాన కార్యక్రమాలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, చిట్టెం అభిమానులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వన్నెకారి రాజు, టి.సురేష్, గాల్ రెడ్డి, మైముద్, ఈశ్వర్ యాదవ్, జె.సాగర్, శివరెడ్డి, అశోక్ గౌడ్, యం.డి మన్నన్, ఉమాశంకర్ గౌడ్, బాలప్ప, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు : ఎస్సై నాగన్న



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక బ్రిలియంట్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై నాగన్న. సమాజంలో నడుస్తున్నటువంటి. సైబర్ నేరాల పైన మరియు అదేవిధంగా 10వ తరగతి పరీక్షలు ముందస్తుగా వస్తున్న సందర్భంలో. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేశామని వారు అన్నారు.. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని. ఇంట్లో తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతోనా మి పైన ఆధారపడి ఉంటారని ప్రస్తుతం నడుస్తున్న సమాజంలో సెల్ఫోన్ పైన ఎక్కువ విద్యార్థులు శ్రద్ధ చూపుతున్నారని.. సెల్ఫోన్ చూసేటప్పుడు అనుకోకుండా ఏదైనా మెసేజ్ వస్తే ఆ మెసేజ్ కు మీరు రిప్లై ఇవ్వడంతో. అనుకోకుండా అనేక సంఘటనలు జరుగుతాయని కావున. అదేవిధంగా తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ధూమపానం సేవించకుండా తల్లిదండ్రులకు చెప్పాలని బండి పైన వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని గుర్తు చేయాలని. సైబర్ నేరస్తులు కొందరు ఫోన్ ట్రైపింగ్ చేసి. అకౌంట్లో డబ్బులు కాజేస్తూనారు ఆనీ. కావున ఎవరు కూడా సెల్ఫోన్లోకి మెసేజ్లు వస్తే రిప్లై ఇవ్వకూడదు అని పదవ తరగతి పరీక్షల పైన శ్రద్ధ పెట్టి. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని వారు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు రక్షక బటులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పువ్వులు అందించిన కోస్గి పోలీసులు : కోస్గి ఎస్ఐ బాలరాజ్.



**కోస్గి మేజర్ న్యూస్:** హెల్మెంట్ ధరించిన వాహనదారులకు కోస్గి పోలీసులు వినూత్నంగా గులాబీ పూలు అందించి అభినందనలు తెలియజేశారు. మంగళవారం కోస్గి ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ బాలరాజు సూచించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పూలను అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదు అన్నారు.మైనర్లు డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించిన వారికి గులాబీ పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు ఆంజనేయులు, బాలయ్య, కోస్గి పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థినిలకు అవగాహన ఉండాలి : ఎస్సై ఆర్, శేఖర్




**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** ,రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు.మంగళవారం మండల కేంద్ర సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రోడ్డు భద్రతపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మైనర్లు వాహనాలు నడిపితే వాహనా లైసెన్స్ కలిగిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే తద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్, లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.వాహనంపై నంబర్ ప్లేట్ ను ఉంచుకోవాలని ఆయన సూచించారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే సురక్షితమైన ప్రయాణం జరుగుతుందని, వేగం కన్నా ప్రాణం ముఖ్యం అనే భావనతో వాహనదారులు ప్రయాణం కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేడు జడ్చర్లకు మందకృష్ణ మాదిగ రాక



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేడు జడ్చర్లకు విచ్చేస్తున్నట్లు ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ టైగర్ జంగయ్య మాదిగ తెలిపారు. ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో నిర్వహించబోయే వేల గొంతులు,లక్ష డప్పుల మహా ఆయుధ ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాస్థాయి సన్నాహక సదస్సును నేటి ఉదయం:11 గంటలకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని చంద్రగార్డెన్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాలలోని మాదిగ, ఉపకులాల ప్రజలు, ఎస్సీ వర్గీకరణను కోరుకునే ప్రతిఒక్కరూ హాజరై సదస్సును విజయవంతం చెయ్యాలన్నారు. ముఖ్యంగా జిల్లాలోని డప్పు కళాకారులు పెద్ద ఎత్తున డప్పులతో రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ డి.కృష్ణయ్య మాదిగ, కొంగలి నాగరాజు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజు మాదిగ, కరాటే శ్రీను మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి వినోద్ మాదిగ, ఎమ్మార్పిఎస్ టౌన్ అధ్యక్షులు దేపల్లి రాజేష్ మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కందూరి యాదయ్య మాదిగ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వివక్షత చూపడం సరికాదు

### - పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు ప్రకటన లో తెలిపారు ప్రజాయుద్ధం గద్దర్ పై దిగజారుడు వాక్యాలు చేయడం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి తగదు. బిజెపి నాయకులు ఎందుకు తెలంగాణ ప్రాంతం పై ఎప్పుడు చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ నిండు సభలో తల్లిని చంపి బిడ్డకు జీవం పోశారని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని తప్పు పట్టి అవమానపరచడం జరిగింది. పద్మశ్రీ ఎంపికలు కూడా తెలంగాణ రాష్ట్రం తరపున పంపిన పేర్లను పరిగణలోకి తీసుకోకుండా అవమానపరచడం సరికాదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుల కోసం చుక్క రామయ్య, గద్దర్ , గోరేటి వెంకన్న అందెశ్రీ ,జై వీర్ తిరుమలరావు గార్ల పేర్లను పంపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన పేర్లలో ఏ ఒక్కరికి కూడా పద్మశ్రీ అవార్డు వచ్చే స్థాయి లేదు అని బండి సంజయ్ అనడం సరికాదు. ప్రభుత్వం పంపిన పేర్లలో ఏ ఒక్కరు కూడా పార్టీలకు అతీతంగా పేర్లు పంపడం జరిగింది. దానిలో వారికి ఆర్ఎస్ఎస్ ,బిజెపి సభ్యత్వం లేనందున వారు పద్మశ్రీ అవార్డు ల స్థాయికి తగ్గవాళ్లు కాదు కాదా బండి సంజయ్ గద్దర్ కమ్యూనిస్టు భావజాలం గల వ్యక్తి అని అంటున్నారు కదా మరి ఈటల రాజేందర్ కూడా అదే భావజాలానికి చెందిన వ్యక్తి కదా వారికి ఎమ్మెల్యే టికెట్, ఎంపి టికెట్ ఇచ్చి గౌరవించుకున్నారు కదా మరి అప్పుడు కమ్యూనిస్టు భావజాలం కనిపించలేదా బండి సంజయ్ . గద్దర్ నక్సలైట్ అయినప్పుడు ఈటల రాజేందర్ మరి ఏమైతరో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం గద్దర్ చేసిన ప్రజా పోరాటాలు తెలియక మాట్లాడుతున్నారు. 70 సంవత్సరాలుగా ప్రజల కోసం గద్దర్ గొంతు ఎత్తి పాడారు.రజాకార్ల పాలన మీద యుద్ధం చేసింది గద్దర్ పాటలు, సాహిత్యం ద్వారా ప్రజల్ని చైతన్యపరిచిన ఉద్యమ దీపిక గద్దర్ .1969 పుట్టిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా అని పాటతో ఉద్యమానికి ఊపిరి పోశారు గద్దర్ .తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల ప్రాణాలు కోల్పోతుంటే చూసి చలించి ముందుండి ఉద్యమాన్ని నడిపిన యుద్ధ నౌక గద్దర్ గురించి కనీస అవగాహనా లేని బండి సంజయ్ ఇకనైనా గద్దర్ పై చేసిన వ్యాఖ్యలని ఉపసంహారించుకోవాలని గట్టు రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం గురించి తక్కువ చేసి మాట్లాడటం ఇకముందు చేస్తే బిజెపి నాయకులను ఎక్కడికక్కడే అడ్డుకుంటామని హెచ్చరించారు

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై దిగజారుడు వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రజా సాంస్కృతిక ప్రజాయుద్ధనౌక గద్దర్ పై దిగజారుడు వ్యాఖ్యలు చేసినందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను మంగళవారం అచ్చంపేట అంబేద్కర్ కూడలిలో బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం ఎం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ ప్రజల గొంతుక అణగారిన వర్గాలకు ఒక వేగుచుక్క గద్దర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదని,గద్దర్ కు పదవులు కాదు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉండే అవార్డు ఇవ్వాలని, గద్దర్ పై చిల్లర వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రాజ్యాంగ పదవులు అనుభవిస్తూ రాగద్వేషాలకు వ్యతిరేకంగా అతీతంగా ఉండాలని, మతి లేని, సోయి లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని, బండి పద్ధతి పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, మాల మహానాడు తాలూకా అధ్యక్షులు శ్యామ్, అంబేద్కర్ సంఘం నాయకులు ఆనంద్, మందారి పర్వతాలు, సతీష్, ఎల్ల స్వామి, జగన్, పాండు, పి.రాజేష్, పిల్లివెంకటస్వామి, పంబ శంకర్, బిసుమల బాలస్వామి, బి.రాములు, మాచారం వెంకటేష్, తదితర అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చైల్డ్ లేబర్ పై అవగాహన కార్యక్రమం



**మఖ్తల్ మేజర్‌న్యూస్ :** పట్టణ కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిరాణం, ఆల్ మార్ఫ్ట్ అసోసియేషన్ కు బాలల హక్కులు, చైల్డ్ లేబర్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిరక్షణ విభాగ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ పిల్లల హక్కులను ఉల్లంగించరాదని. అలాచేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం జిల్లా సమన్వయకర్త నర్సిములు మాట్లాడుతూ పిల్లలకు చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్ వివిధ రకాలుగా బడికి దూరమైన పిల్లలు ఉన్నప్పుడు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి ఏ టైంలో అయినా కాల్ చేసి పిల్లల వివరాలు చెప్పాలని అన్నారు. వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది తెలిపారు. జిల్లా లీగల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆడపిల్లల పట్ల దురుసుగా వ్యవహరిస్తే ఫోక్స్ యాక్టివ్ ప్రకారం వాళ్లకు కఠినమైన చర్యలు ఉంటాయని చెప్పారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మక్తల్ పట్టణ ప్రెసిడెంట్ రవి, అధ్యక్షులు ప్రసన్న బట్టి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని, తమ్ముని కొట్టిన కేసులో అన్నకు రిమాండ్ - ఎస్ఐ రాజు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన చెన్నారం కిష్టమ్మకు ఇద్దరు కొడుకులలో పెద్ద కొడుకు బసిరెడ్డి, చిన్నకొడుకు నారాయణరెడ్డి, ఇద్దరి భూమిని పెద్దకొడుకు బసి రెడ్డి సొంతంగా వ్యవసాయం చేసుకుంటుండగా తమ్మునికి తెలవకుండా భూమిని కుదువ పెట్టి డబ్బులు తెచ్చుకొని వారికి భూమి ఇవ్వకుండా వీరి ఇద్దరిని భయపెట్టిభూమి మొత్తం లాక్కుందామని 25.01.2025 నాడు అన్న బసిరెడ్డి, తమ్ముని, తల్లిని కొట్టగా రక్త గాయాలు అయ్యాయి, తల్లి కాలు విరిగినందున తమ్ముడు నారాయణరెడ్డి ఫిర్యాదు పై దామరగిద్ద ఎస్సై రాజు కేసు నమోదు చేసి అన్న బసిరెడ్డిని రిమాండ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరం



**కోస్గి మేజర్‌న్యూస్:** అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోస్గి పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పూర్ణ చంద్ర యాదవ్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురువారం పట్టణంలోని మండల %దీశ్రీవవసఱఅస్త్ర% సముదాయంలో ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో కోస్గి లయన్స్ క్లబ్, మండల క్లబ్ సభ్యులు సహరించాలని కోరారు. మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఇఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని, మండల యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## తప్పుడు ప్రచారం మానుకోవాలి - 1104 యూనియన్ కోశాధికారి బాలు నాయక్



**చారకొండ: మేజర్ న్యూస్ :** యూనియన్ ఉనికి కోసం తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని 327 యూనియన్ ని 1104 యూనియన్ కోశాధికారి బాలు నాయక్ అన్నారు. మంగళవారం మండలంలో డివిజన్ 1104 యూనియన్ కోశాధికారి బాలు నాయక్ ఆధ్వర్యంలో 327 యూనియన్ నాయకులు ఏ ఏ ఓ రాజేశ్వర్ రెడ్డి పై రాఘవేందర్ గౌడ్ దాడి చేశారని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఎందుకంటే 1104 యూనియన్ అనేది చాలా పద్ధతి గల యూనియన్ రాష్ట్రంలోనే చాలా మంచి పేరు ఉన్న యూనియన్ అంటే అది 1104 కనుక దయచేసి 327 యూనియన్ వాళ్ళు రాజేశ్వర్ రెడ్డిపై దాడి చేసారని చెప్పడం అనేది మేము దీనిని ఖండిస్తున్నాం ఎందుకంటే దాడి చేయకుండా చేసిరనేది చాలా తప్పు 1104 యూనియన్ అంటేనే పద్ధతికి మారుపేరు కనుక దయచేసి ఇలాంటి తప్పుడు మాటలు మళ్ళీ చెప్తే మా యూనియన్ తరపున పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో చారకొండ లైన్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ , కస్నానాయక్ , చారకొండ కట్టర్ శ్రీశైలం, సిరుసనగండ్ల అసిస్టెంట్ లైన్మెన్ వెంకటేష్, జూపల్లి జూనియర్ లైన్మెన్ అయుబ్ ఖాన్, పాల్గొన్నారు

## అమ్మాయిని వేధించి మరణానికి కారణమైన నిందితునికి 7 ఏడేళ్ల శిక్ష : ఎస్పీ యోగేష్ గౌతమ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అమ్మాయిని కొట్టి, వేధించిన కన్మనూర్ గ్రామానికి చెందిన తెలుగు వంశి అలియాస్ చింటూ పై నేరం నిరూపణ అయినందున 7 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 20 వేల జరిమాన విధిస్తూ నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జ్, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వింధ్య నాయక్ తీర్పు చెప్పారని ఎస్పి.యోగేష్ గౌతం తెలిపారు. ఫిర్యాదుదారుడు తిమ్మప్ప తన రెండవ కూతురు మహబూబ్ నగర్ కాలేజీలో చదువుకుంటున్నపుడు నిందితుడు మా అమ్మాయితో చనువుగా ఉండి ఫ్రెండ్షిప్ చేసి ప్రేమ పేరుతో వేధించి, ఎవరితోనైనా మాట్లాడితే చంపేస్తానని బెదిరించి ఇంతకుముందు తీసుకున్న ఫోటోలను మీ ఊర్లో అందరికీ చూపిస్తానని, సోషల్ మీడి యాలో పోస్ట్ చేస్తానని వేధించి కోచింగ్ సెంటర్ వద్ద, పిల్లలమర్రి దగ్గర బస్టాండ్ లో మూడు చోట్ల కొట్టి వేధించగా సెలవుల్లో 13.సెప్టెంబర్2017 నాడు ఇంటికి వచ్చి అర్ధరాత్రి అందరు పడుకున్నప్పుడు పంట పొలానికి తెచ్చిన పురుగుల మందు తాగగా వెంటనే మహబూబ్ నగర్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా ట్రీట్మెంట్ పొందుతూ మ కూతురు చనిపోవడం జరిగిందని మా కూతురు చనిపోవడానికి కారణమైన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అప్పటి మారికల్ ఎస్సై జములప్ప కు ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఎస్ఐ కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేయగా, సిఐ రామ్ లాల్ కోర్టులో చార్జీ వేశారని తెలిపారు. ప్రస్తుత సిఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ రాము ల ఆదేశాల మేరకు ఏ. ఎస్సై కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్, సిడి ఓ లు వీరప్ప, హన్మంతు, శ్రీధర్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపె ట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ మేను శ్రీ కోర్టులో వాదనలు వినిపించగా జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ నిందితునిపై మంగళవారం తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీసు అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

## 108 అంబులెన్స్ వాహనంలో గర్భిణీ ప్రసవం - పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి



**మగనూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మందిపల్ గ్రామానికి చెందిన అనురాధ కు నెలలు నిండడంతో మంగళవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో ఆశ వర్కర్ అంజమ్మ 108 వాహనానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే స్పందించి . మందిపల్ గ్రామంలోని గర్భిణి స్త్రీని 108 వాహనంలో మగనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో అనురాధ కు పురిటి నొప్పులు అధికం కావడంతో 108 వాహనం లోనే ఈ యం టి తాయమ్మ పైలట్ జంబేష్ గర్భిణీ కుటుంబ సభ్యుల సహాయంతో అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేశారు. దీంతో గర్భిణీ అనురాధ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డను పి హెచ్ సి మగనూర్ లో చేర్పించారు. అక్కడి వైద్యులు తల్లి బిడ్డను పరిశీలించి తల్లి బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమయస్ఫూర్తితో గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 సిబ్బంది ఈ ఎం టి తాయమ్మ పైలెట్ జంబేష్ కు కుటుంబ సభ్యులతో పాటు ఆసుపత్రి వైద్యులు అభినందించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కి పాలాభిషేకం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో దగ్గర మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ పర్ణిక రెడ్డి కి నారాయణపేట డిసిసి మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి పథకాలను అందించే విధంగా లబ్దిదారులకు పథకాలను పొంది లబ్ధి పొందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా అధ్యక్షులు జి కృష్ణయ్య. మండల అధ్యక్షులు బెలగొండి ఈరన్న. పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్. జింగిడి ఆంజనేయులు.బొంత రాజు. పోలమోని రామకృష్ణ సీనియర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు శుద్ధి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మంగళ వారం రోజు ఆలయ అర్చకులు ఆలయాలను శుద్ధి చేశారు. జోగులాంబ దేవి అమ్మ వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 30వ తేదీ నుండి వచ్చేనెల మూడవ తేదీ వరకు నిర్వహించనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే మంగళవారం రోజు ఆలయ అర్చకులు జోగులాంబ దేవి అమ్మవారి మరియు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శుద్ధి చేయడం జరిగిందని ఆలయ ఏవో పురేందర్ కుమార్ తెలిపారు .ఇందు మూలముగా సమస్త ప్రజలకు, భక్తులకు తెలియ చేయునది ఏమనగా 30.01.2025 గురు వారము నుండి 03.02.2025 సోమ వారము వరకూ నిర్వహించనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సముల సందర్భంగా 28.01.2025 మంగళ వారము నాడు శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయ శుద్ధి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అమ్మ వారి ఆలయ ప్రధాన అర్చకులు జోగులాంబ దేవి ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ కు వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కోటకొండ నుండి అప్పక్ పల్లి వరకు నిర్మాణంలో ఉన్న బిటీ రోడ్డు పనులు కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపి వేయడంతో పనులను వెంటనే ప్రారంభింప చేసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ . కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి. మాజీ ఎంపీటీసీ సునీత. పార్టీ జిల్లా నాయకులు యాదగిరి. డివిజన్ నాయకులు హాజీ పాల్గొన్నారు

## ఉడ్మల్ గిద్ద శివారులోచిరుత మృతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉడ్మల్ గిద్ద ఊరి చివర్లో మంగళ వారం చిరుత మృతి చెందిన సంఘ టన చోటుచే సుకుంది. విషయం తెలుసుకున్న పారెస్ట్ రెంజ్ అధికారి కమ్రోధిన్ బిట్ అధికారి లక్ష్మణ్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని చిరుత మృతి వివరాల పై ఆరా తీశారు. పోస్టు మార్టం నిమిత్తం డెడ్ బాడీని నారాయణ పెట్ పారెస్ట్ కార్యాలయానికి తీసుకెళ్లడం జరిగిందన్నారు .గుట్టల్లో రాళ్ళ మధ్యన చిరుత ఇరుక్కొని చిరుత మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు మండల పరిధిలో రెండు చిరుతలు మృతి చెందడం జరిగింది.

## బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

### - జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గ్యాంగు హన్మంతు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** బండి సంజయ్ ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానించి మాట్లాడడం సరైనది కాదని జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు మండిపడ్డారు. గజ్జకట్టి ఎన్నో పాటలు పాడి ఆటలు ఆడి ఎన్నో మన్ననాలు పొందిన గద్దర్ పద్మశ్రీ అవార్డు ఇవ్వడము సరైనది కాదని మాట్లాడడం సరైనది కాదు.గద్దర్ ఎదలో బుల్లెట్లు దిగిన కూడా భయపడకుండా ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. ఈరోజు రాజకీయాల లబ్ధి కోసమే బండి సంజయ్ మాట్లాడుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర కోఆర్డినేటర్ సీఎం నరసింహ ఇతరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ నేడు సమీక్ష సమావేశం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ పట్టణ అభివృద్ధిలో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి బుధవారం మున్సిపల్ పట్టణంలో మధ్యాహ్నం భోజనం అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం (రివ్యూ మీటింగ్) నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు అన్నారు. కావున ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనాలని కోరారు.

## అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

### - మూడవ తేదీ నుండి ప్రారంభం - దేవాలయ చైర్మన్, ఈఓ

**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** 30.01.2025 గురువారము నుండి 03.02.2025 సోమ వారము వరకూ నిర్వహించనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సముల ప్రారంభోత్సవ కార్యక్రమములలో భాగంగా 30.01.2025 గురు వారము నాడు ఉదయం 8-00 గంటల నుండి శ్రీ స్వామి వారి ఆనతి స్వీకరణ, ఋత్విక్ వరుణము, మహా కలశ స్థాపన మొదలైన కార్యక్రమములు, సాయంత్రం 6-00 గంటలకు ధ్వజారోహణము కార్యక్రమము నిర్వహించబడును. అలాగే 03.02.2025 సోమవారము నాడు ఉదయం 8-00 గంటల నుండి మహా పూర్ణాహుతి, శ్రీ జోగులాంబ అమ్మవారి నిజ రూప దర్శనం, సహస్ర ఘటాభిషేకం, సాయంత్రం 4-00 గంటలకు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామివార్ల శాంతి కల్యాణోత్సవం నిర్వహించబడును. కావున అధిక సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవములలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు.

## దేవరకద్ర మున్సిపాలిటీ పదివి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మున్సిపాలిటీ ఏర్పాటు సందర్భంగా దేవరకద్ర గ్రామపంచాయతీ నాటి నుండి మున్సిపాలిటీ. భాగంగా నేడు మున్సిపాలిటీ కమిషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన. లక్ష్మారెడ్డి. సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు సందర్భంగా ఈరోజు పదవి బాధ్యతలు చేపట్టానాని అన్ని సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించే రికార్డులను చూసుకుంటున్నారని. మున్సిపాలిటీ కి సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకుని. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు ఏమైనా ఉన్నా వెంటనే పరిష్కారం చేసే విధంగా చొరవ చూసుకుంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్స్ అధికారులు పంచాయతీ సెక్రటరీ సీతానాయక్. సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ పిఎచ్‌సినీ అకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం కోటకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నారాయణపేట జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ సౌభాగ్య లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ పరిసరాలను పరిశీలించి రికార్డులను పరిశీ లించారు. పూర్తి స్థాయిలో మందులు ఉన్నాయా లేదా అందరూ అందుబాటులో ఉంటున్నారా లేదా అని పూర్తి సమాచారం తెలుసుకు న్నారు. ప్రతి ఒక్కరూసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలని ప్రభుత్వ ఆసుపత్రు లకు వచ్చేటట్టు చూడాలని సూచించారు. అనంతరం ఒపి దగ్గర వచ్చిన రోగులతో సిబ్బంది అందరూ అందుబా టులో ఉంటున్నారా మందులు అన్ని ఇస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఏవైనా మందుల సమస్యలు న్న పై అధికారులకు ఎప్పటిక ప్పుడు తెలియజేయాలని రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ ప్రతిభ భారతి. ఫార్మసి స్ట్ వెంకటేష్. స్టాఫ్ నర్స్ పర మేశ్వరి.డి ఇ ఓ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ లో జరిగిన దాడి ఒక పథకం ప్రకారమే

- రైతు ముసుగులో వచ్చి దాడి చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు - రైతులు ఎటువంటి మాయమాటలు నమ్మొద్దు
- కుట్ర దారుల వలలోపడకండి - ఇది రైతు ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగుతుంది.
- మిగతా మార్కెట్ యార్డుల్లో కన్నా అచ్చంపేట మార్కెట్ లోనే ధర అధికంగా ఉంది.
- డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** సోమవారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో జరిగిన దాడి ఒక పథకం ప్రకారమే రైతు ముసుగులో వచ్చి బి ఆర్ ఎస్ కార్యకర్తలు దాడి చేశారని రైతులు ఎటువంటి మాయమాటలు నమ్మొద్దని కుట్ర దారుల వాళ్లలో పడకండి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సోమవారం వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ చైర్మన్ రజిత భర్త అంతటి మల్లేష్ మరియు వ్యవసాయ కార్యదర్శి ఇతర డైరెక్టర్ల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను ఈ దాడి వెనుక ప్రధాన సూత్రధారి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఉన్నారని ఆరోపించారు.రైతుల ముసుగులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దాడి చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గతంలో లాగా తన గుండాయిచాన్ని రౌడీయిజాన్ని మళ్లీ అచ్చంపేటలో తన అనుచరులతో ప్రదర్శిస్తున్నాడని ఇలాంటి దాడులు కొనసాగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని చట్టం తన పని తను చేసుకుపోతుందని అన్నారు. నిజంగానే రైతులకు గిట్టుబాటు ధర లేకపోతే న్యాయబద్ధంగా శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉంటుందని కావాలని కొంత మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతుల ముసుగులో ఉండి ఈ దాడి చేయడం జరిగిందని,ఈ దాడి చేసిన వారిని వారికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో అన్ని మార్కెట్ లో కన్నా ఎక్కువనే రేటు ఉన్నదని రైతులకు వాస్తవానికి నిజంగానే మద్దతు ధర లేకపోతే సంబంధిత మార్కెట్ అధికారులకు మరియు నా దృష్టికి తీసుకువచ్చిన సంబంధిత అధికారులతో మాట్లాడి రేటు ఎక్కువ పెట్టించే విధంగా కృషి చేయడం జరిగేదన్నారు అలా కాకుండా కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మార్కెట్ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం ఇది చాలా సిగ్గుచేటని ఇటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్న మన్నారు.ఈయొక్క ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సంబంధిత పోలీస్ శాఖ వారిని ఆదేశించడం జరుగుతుందని ఈ సంఘటన సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి మాట్లాడడం జరిగిందని వారు కూడా విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ దాడిలో పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ వారిని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మార్కెట్ చైర్మన్ మంతటి అంతటి మల్లేష్, మార్కెట్ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామనాథం, బల్మూర్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి,కౌన్సిలర్ గౌరీ శంకర్ , బుచ్చి రాములు పాల్గొన్నారు.

## స్థాయికి మించి కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సరికాదు

### - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నారామన్ అయ్యన్న



**కొత్తకోట మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి మీ ఎమ్మెల్యే జిఎంఆర్ తట్టేడు మట్టి మోయడానికి నయా పైసా ఇవ్వలేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు 11వ వార్డు ఇంచార్జ్ నారమన్ అయ్యన్న అన్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన వాక్యాలను ఉద్దేశించి టిఆర్ఎస్ నాయకులు అయ్యన్న కొత్తకోట కాంగ్రెస్ నాయకులకు పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తకోట అభిరుద్దికి ఆలన్న సాధించిన నిధులతో టెండర్ అయిపోయిన నిధులను ఆపి కొత్త.. కాంగ్రెస్ పార్టీ రాజకీయ చరిత్ర సృట్టించారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ చైర్మన్ పదవులకు ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించిన సందర్భం లేదని.. కేసీఆర్ ఎస్సిలకు రిజర్వేషన్ చేస్తే మీకు ఆ పదవి వరించ్చిందని గుర్తు చేశారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. స్థాయి మించిన ప్రకటనలు మానుకొని పట్టణ అభిరుద్దికి పాటుపడి ఆగిపోయిన పనులను ప్రారంభించి పూర్తి చేయించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతకుంట ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి కట్టీ..పేదల తిరుపతి కురుమూర్తి స్వామీ ఘాట్ రోడ్డుకు 40కోట్లు సాధిస్తే..మీ ఎమ్మెల్యే 110 కోట్లకు నిధులు పెంచారే తప్పా కొత్తగా సాధించింది ఏమీ లేదన్నారు. షాదిఖానా విషయంలో ఎవరో ఒక అవగాహనా లేని కార్యకర్త వెనుక నుంచి చీటీ వ్రాసి ఇస్తే సున్నం వేసి బిల్లులు డ్రా చేశారని మీరు ఆరోపణ చేసి ముస్లిం మైనార్టీ వర్గాల మనోభావాలను దెబ్బ తీయొద్దన్నారు. ఈ విషయం పై బిల్లులు చేసిన ఏఈ,డిఈఈ, మున్సిపల్ కమీషనర్ ను అడిగి వాస్తవాలు తెలుసుకొని ఆ ఆరోపణను విరమించుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పాలక మండలి వీడ్కోలు సమావేశం పూర్తి చేసికొని.. అనధికారిక%శీ%గా వారి ఇంటి వద్ద మాజీ ఎమ్మెల్యేను ఆహ్వానించి కార్యక్రమం ఏర్పాటు చేసుకొంటే విమర్శలు చేస్తున్న మీరు..మీ ముఖ్యమంత్రి మొత్తం పాలన యంత్రాంగాన్ని ఇంటి వద్ద మార్చుకొని పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కొసమెరుపు ఏమిటంటే..దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రికి..కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి మాజీ మంత్రిహరీష్ రావు నిధులు కేటాయించి..ప్రొసీడింగ్స్ ఇచ్చి భూమి పూజ చేస్తే పనులు ప్రార%శీ%భం చేయడానికి ఎమ్మెల్యేకు చేతకాక కొత్త రాజకీయం చేస్తున్నారని..ఇవన్నీ ప్రజలు గమనించి మీ కాంగ్రెస్ పార్టీ పై చీదరించుకొంటున్నారన్నారు.. కరోనా వ్యాధి క%శీ%టే కాంగ్రెస్ డేంజర్ అంటున్నారని..అనవసరమైన ప్రకటనలు ఇచ్చే ముందు ఆలోచన చేసి ఇవ్వండం మంచిదని హితవు పలికారు.

## ఏదులలో ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఏదుల మండల కేంద్రంలో మంగళవారం నాడు ఎంపీడీవో కార్యాలయాన్ని జెడ్పీ సీఈవో యాదయ్య ప్రారంభించారు అసెంబ్లీ ఎన్నికల ముందు ఏదుల ను రాష్ట్ర ప్రభుత్వం మండలం గా ప్రకటించింది అయితే అప్పటినుండి తాసిల్దార్ కార్యాలయం మాత్రమే ఉన్నది ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశానుసారం ప్రారంభించినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రామ్ మహేశ్వర్ రెడ్డి ఎంపీడీవో శంకర్ నాయక్ ఎంపీఓ రవీంద్రబాబు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడాల పర్వతాలు సుఖేందర్ రెడ్డి గోపాల్ యాదవ్ సోషల్ మీడియా కన్వీనర్ కోడిగంటి రామచందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్మి మల్లేష్ జూపల్లి శేఖర్ జూపల్లి నిరంజన్ నాగిరెడ్డి గుంటి సురేందర్ జాని బందెల శ్రీనివాస్ రెడ్డి యాదగిరి తదితరులున్నారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757